**ప్రజల మాట ప్రగతి బాట**

**తుంగతుర్తి నియోజకవర్గం**

# కాంగ్రెస్‌ను నమ్మితే కరువు కాటకాలే

- 30 ఏండ్లలో చేయని అభివృద్ధిని.. తొమ్మిదిన్నరేండ్లలోనే చేశాం
- మరోసారి అవకాశమివ్వండి.. అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
- తిరుమలగిరి మండలంలో బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రచారం

తిరుమలగిరి, నవంబర్ 20 : కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే కరువు కాటకాలే మిగులుతాయని బీఆర్ఎస్ తుంగతుర్తి నియెజక వర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. 30 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ నియోజక వర్గానికి ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. మళ్లీ కాంగ్రెస్ వస్తే నియోజక వర్గంలో అభివృద్ధి కుంటుపడుతుందని, వ్యవసాయం ఆగిపోయి అన్నదాతలు అరిగోస పడుతారన్నారు. కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్పి నియోజక వర్గాన్ని మరోసారి కరువు ప్రాతంగా మార్చాలని చూస్తున్నట్లు దుయ్యబట్టారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు.

తుంగతుర్తి గడ్డపై మరోమారు గులాబీ జెండా ఎగురవేయాలని ప్రజలను కోరారు. సోమవారం మండలంలోని జలాల్‌పురం గ్రామ పంచాయతీతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని నందాపురం, అనంతారం గ్రామాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఎమ్మెల్యేకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి విజయ తిలకం దిద్ది ఆహ్వానించారు. వృద్ధులు ఆప్యాయంగా పలకరించి కొడుకా నీకే మా ఓటు అని చెప్పారు. అనంతరం ప్రధాన కూడళ్లలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తనను మూడోసారి ఆశీర్వదిస్తే తుంగతుర్తిని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసి ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజక వర్గాన్ని రూ.6 వేల కోట్లతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. 30 సంవత్సరాల్లో సాధ్యం కానీ అభివృద్ధిని తాను తొమ్మిదిన్నరేండ్లలో చేసినట్లు వెల్లడించారు. దళిత బంధు పైలెట్ ప్రాజెక్ట్ కింద తిరుమలగిరిలో ప్రతి ఒక్క దళిత కుటుంబానికి రూ.10 లక్షలు అందించడం జరిగిందన్నారు. గత ఐదేండ్లుగా ప్రజా సమస్యలు పట్టించుకోని వారు సంక్రాంతి పండుగకు గంగిరెద్దుల్లా ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నారని వారికి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు.రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టినట్లు తెలిపారు.


తిరుమలగిరి : నందాపురం గ్రామ ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

## నెర్రెలు భారిన నేలలో సిరుల పంటలు

రాష్టం ఏర్పాటుకు ముందు బంగారం పండాల్సిన భూములు నెర్రెలు బారి బీళ్లుగా దర్శనమిచ్చేవి. సాగునీరు లేక, విద్యుత్ అందక, తెచ్చిన అప్పులు తీరక రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. అయిన అప్పటి ప్రభుత్వాలు స్పందించలేదని ఎమ్మెల్యే అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఈ దుస్థితి పోవాలని ఉద్యమ నాయకుడైన ముఖ్యమంత్రి కేసీఆర్ సాగునీటితో పాటు విద్యుత్ సమస్యను రూపుమాపారు. తాగు నీటి కష్టాలు కూడా తీరినట్లు చెప్పారు. చెరువులు, కుంటలు నిండుకుండల్లా జలకళను సంతరించుకున్నట్లు వెల్లడించారు. బీడు భూముల్లో సిరుల పంటలు పండుతున్నాయని.. సీఎం కేసీఆర్ మానస పుత్రిక కాళేశ్వరం నీళ్లతో నేడు తుంగతుర్తి పల్లెలు పచ్చని పంటలకు నిలయంగా మారినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ స్నేహలత, మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, సత్యం, వేముల శ్రీనివాస్, తెడ్డు భాస్కర్, కొమ్మినేని సతీశ్, రంగమ్మ, మహేశ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

తిరుమలగిరి : అభివృద్ధి, సంక్షేమం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని మొండిచింతతండా గ్రామ పంచాయతీలకు చెందిన కాంగ్రెస్ నాయకులు లావుడియా మహేశ్, ధరావత్ రవి, సైదమ్మ, బుజ్జి, పూల్‌సింగ్, గోపి, పింగ్యా, కంద్యా, సొమన్న, స్వామి, బీకోజీ, జింతాతో పాటు 50 మంది జలాల్‌పురం ప్రచారంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

తుంగతుర్తి : మండలంలోని మంచతండా గ్రామ పంచాయతీ ధరావత్‌తండా, నక్క భిక్షం తండా, లకుపతితండా, తెల్లకాకులతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు ధరావత్ శ్రీను, నవీన్, భాస్కర్, సంతోశ్, శేఖర్, సుమన్, దేవా, నవీన్, చిరంజీవి, గణేశ్, రమేశ్, పూర్ణ, గిరిజన నాయకులు దేవు, లింగ, సోములు, సోమన్న, బిద్యతో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. తిరుమలగిరిలోని క్యాంప్ కార్యాలయంలో వారందరినీ ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.


తిరుమలగిరి : నందాపురం ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

## ఎమ్మెల్యే కిశోర్ దంపతుల నవ చండీయాగం

అర్వపల్లి : అర్వపల్లి యోగానంద లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే కిశోర్ కుమార్ కమల దంపతులు సోమవారం నవ చండీయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు సుఖ సంతోషాలతో, పాడి పంటలతో అభివృద్ధి చెందాలని కాంక్షిస్తూ లోక కల్యాణార్థం యాగాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, రైతు బందు సమితి జిల్లా కో ఆర్డినేటర్ ఎస్.కె.రజాక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు మన్నె లక్ష్మీనర్సయ్య, మొరిశెట్టి ఉపేందర్, మాజీ ఎంపీపీ దావుల మనీశా, దేవాలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ బైరబోయిన సునీతారామలింగయ్య, ఉప సర్పంచ్ ప్రభాకర్, కాపా వెంకటేశ్వర్‌రావు, వివిధ మండలాల మార్కెట్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, గ్రంథాలయ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బందికి శిక్షణ

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 20 : ఈనెల 23, 24, 25న పోలింగ్ సిబ్బందికి రెండో విడుత శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పిసైడింగ్ ఆఫీసర్లు, పోలింగ్ ఆఫీసర్లకు భువనగిరి నియోజక వర్గం సంబంధించి వెన్నెల కాలేజీలో, ఆలేరు నియోజకవర్గం సంబంధించి రాయగిరిలోని విద్యాజ్యోతి హైస్కూల్‌లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, మధ్యాహం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. భువనగిరి నియోజకవర్గం సంబంధించి 1,239 మందికి, ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి 1,512 మంది అధికారులకు శిక్షణ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## కార్తీక వనభోజనాలు

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 20 : మండలంలోని జలాల్పూర్‌లో కర్ణ భక్త బసవేశ్వర మైత్రి సేన ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో సోమవారం కార్తీక వనభోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సహ పంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో మద్దెలమ్మ దేవి ఆలయ చైర్మన్ రుద్ర చెన్నకేశవులు, కర్ణ భక్త బసవేశ్వర మైత్రి సేన అధ్యక్షుడు సుబ్బారావు, సభ్యులు పాల్గొన్నారు.


మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటయ్య


నూతనకల్ మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సంజీవరెడ్డి


నాగారం : నర్సింహులగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ఎమ్మెల్యే కిశోర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటయ్య

త్కూరు, నవంబర్ 20 : సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య ప్రజలను కోరారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లోని పలు బూత్‌ల్లో ప్రచారం చేసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రజల సంక్షేమం పట్టని కాంగ్రెస్, బీజేపీలు ఎన్నికలు రావడంతోనే గ్రామాలకు వచ్చి ఓట్లడుతున్నారని.. ఐదేండ్లుగా ప్రజల కష్ట సుఖాలను పట్టించుకోలేదని దుయ్యబట్టారు. పనకబండలో మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్, దత్తప్పగూడెంలో ఎఫ్‌సీఎస్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, పొడిచేడులో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కాసోజు శంకరమ్మ, సర్పంచ్ పేలపుడి మధు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు కొణతం యాకూబ్‌రెడ్డి, మేఘారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, చింతల విజయభాస్కర్‌రెడ్డి, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు కొండ సోంమల్లు పాల్గొన్నారు.


తుంగతుర్తిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


మద్దిరాల : జి కొత్తపల్లిలో కారు గుర్తుపై అవగాహన కల్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


అర్వపల్లి : బొల్లంపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


అడ్డగూడూరు : చౌళ్లరామారంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి